
నూనూగు మీసాల వయసులో ఉన్న మునికుమారులు చేసే యుద్ధం శ్రీరాముణ్ణి ముగ్ధుణ్ణి చేసింది. తనకు ధీటుగా నిలబడిన ఆ వీరులు లక్ష్మణ భరత శత్రుఘ్నులను ఓడించడంలో ఆశ్చర్యంలేదు.



## అనురాగమే అన్నిటికన్నా బలమైనప్పుడు

## ఆ రాముడు త్యజించవలసింది రాజ్యాన్నా? సీతనా?



# సాక్షి

యం.వి. రమణారెడ్డి

ఇరువైపుల నుంచి ఎడతెరపి లేకుండా కురిసే బాణాలకు అడవంతా అల్లకల్లోలమైంది.

"ఆపండి యుద్ధాన్ని ఆపండి. నాయనా కుశా! ఇక బాణం సంధించకు లవకుమారా! విల్లుదించు. మీ తల్లిమీద గౌరవముంచి ఈ పోరు ఆపండి నాయనలారా!" ఆశ్రమం వైపునుండి పరుగెత్తుకొచ్చిన స్త్రీమూర్తి యుద్ధాన్ని వారించింది.

"ప్రభూ! మా తల్లి సీతాదేవి! గుర్తించలేదా ప్రభూ! ఆమె నా తల్లి సీతాదేవి!" ఆంజనేయుని మనస్సు ఉప్పొంగింది. అతడు సముద్ర కెరటంలా లేచాడు..

రాముదు ఆశ్చర్యంమండి తేరుకోలేదు. లవకుశులను చెరొకచేతా పుచ్చుకుని రామునికి అల్లంతదూరంలో నిలుచుంది సీత.

"సీతా! నువ్వు బ్రతికే ఉన్నావా?" రాముని గొంతు హృదయంలోని బరువునంతా మోస్తున్నట్లు పలికింది.

"అయోనిజనై జన్మించి, రాజర్షి చేతుల్లో పెరిగి, అయోధ్యలో అడుగు పెట్టిన నేను ఆత్మహత్యకు పాల్పడేంత పిరికిదాన్నని ఎలా అనుకున్నారు ప్రభూ! అలా చేసేదాన్నయితే లంకలోనే ప్రాణం విడిచి ఉండేదాన్ని".

"నాకు తెలుసు సీతా! నీ రాముణ్ణి విడిచి నువ్వెక్కడికీ పోలేవు. అదృష్టదేవత ఇన్నాళ్ళకు కనికరించింది. రా సీతా!" రాముదు ముందుకు కదలబోయాడు.

"ఆగండి. మీ దర్శన భాగ్యానికై పద్నాలుగేళ్ళు నేను చేసిన తపస్సు ఈనాడు ఫలించింది. మీరు కనిపిస్తే నా చివరి కర్తవ్యం నెరవేర్చుకుందామని ఇన్నేళ్ళుగా ఎదురు చూస్తున్నాను. ఆ అవకాశం ఇప్పుడు దొరికింది. నాకది చాలు. పోగొట్టుకున్నవాటిని పొందాలన్న దురాశా నాకు లేదు"

రాముని మనస్సు కలుక్కుమంది.

"పతిమాట జవదాటని నా జానకి మాటలేనా ఇవి?"

"పతిగా మిమ్మల్ని నేనేనాడూ పరిత్యజించలేదు. నన్ను విడిచిపెట్టి మీకై మీరు నా బాధ్యత తొలగించుకున్నారు"

"ఎంత నిష్ఠూరంగా మాట్లాడుతున్నావు సీతా! విధి వైపరీత్యంవల్ల మనకు కలిగిన ఎడబాటుకు ఎంత కృంగిపోతున్నానో చెప్పలేను నీ మీద నాకుండే అనురాగం నీకు తెలియదా?"

"తెలుసు. కానీ, అనురాగం కంటే బలమైన విలువలు మనిషిని పాలించగలవని మన చరిత్రే నిరూపిస్తోంది"

"అనురాగంకంటే మనసు మీద బలంగా పనిచేయగల శక్తులుంటాయా దేవీ?"

"ఉండకపోతే సీతారాములకు ఎడబాటే కలిగి ఉండేది కాదు. అనురాగాన్ని ఆపేక్షించడంకంటే కీర్తిని అధికంగా కామించడం చేత రాముడు ఆనాడు నన్ను వదిలేశాడు. అనురాగంకోసం అర్రులు చాచడం మాని ఆత్మగౌరవం నిలబెట్టుకోవాలన్న నాకోరిక ఈనాడు నన్ను మీ దగ్గరకు చేరకుండా ఆపుతోంది"

"పద్నాలుగేళ్ళ వనవాసంలో ఒక్కనాడైనా మన మధ్య అరమరికలు కలిగాయా చెప్పు? నిష్ఠూరమైన రాజధర్మంవల్ల ప్రజావాక్య పరిపాలనకోసం నిన్ను విడిచి పెట్టవలసి వచ్చింది. అది నా దురదృష్టం."

"సర్వశాస్త్ర పారంగతులైన మీరు రాజధర్మాన్ని నిందించడం సబబుకాదు ప్రభూ! ఒ

క్కా మాటడుగుతాను— మీ అంతరాత్మను జవాబు చెప్పమనండి. అనురాగమే అన్నిటికన్నా బలమైన బంధమైనప్పుడు పరిత్యజించవలసింది సీతనా లేక రాజ్యాన్నా? అరమరికలు లేని అనురాగంతో వనవాసమే సుఖంగా ఉండి ఉంటే భరతుని పట్టాభిషేకానికి ఆజ్ఞాపించి మీరు సీతతో రెండో వనవాసం చేసి ఉండేవారు''

''ప్రజావాక్యాన్ని మన్నించడానికి భయపడి రాముడు రాజ్యాన్ని వదిలివేశాడంటే వంశానికంతా అప్రతిష్ఠ రాదా?'' అది నీవు ఓర్చుకోగలవా సీతా?''

''ప్రజావాక్యాన్ని మన్నించడం ప్రభువుల ఏకైక కర్తవ్యమైతే మనం అరణ్యావాసం వెళ్ళవద్దని ప్రజలు కోరలేదా ప్రభూ! సీతను నిందించిన వాడు వేలాది ప్రజల్లో ఒక్కగానొక్క పామరుడు. వనవాసం తగదంటూ అడ్డు నిలిచినది వేలాదివేల ప్రజా సమూహం''

''పితృవాక్యానికి కట్టుబడి ఉండనవసరం లేదంటావా?''

''క్షమించండి స్వామీ! అటువంటి పాపభూయిష్టమైన ఆలోచన నేను చేయలేదు. పితృవాక్య పరిపాలనకు విఘాతం కలక్కుండా ఉండాలంటే సింహాసనంమీద భరతుడు కూర్చోవాలేగానీ రాముడేనాటికీ రాజు కాలేదు. మీరు పితృవాక్య పరిపాలకులుగా కీర్తి సంపాదించి ఆ తరువాత రాజ్యాధికారంకూడా పొందగలిగారు. దీనివల్ల నాకు దక్కింది వనవాసం, శత్రువు చేతిలో నిర్బంధం మాత్రమేనని ఎప్పుడైనా ఆలోచించారా స్వామీ? సీతను సాగనంపి ప్రజావాక్య పరిపాలకుడని పేరు తెచ్చుకున్నారు. వయసు మళ్ళిన తరువాతకూడా పుత్రులకోసం మామగారు మూడవ పెళ్ళి చేసుకోగా, పుత్రులున్నారో లేదో తెలియని స్థితిలో మీరాపని చేయలేకపోయారు. దీనివల్ల మీరు ఏక పత్నీవ్రతులని బిరుదుపొందారు. నాకు మాత్రం ఆశ్రమవాసం, మీ పిల్లలను పెంచే బాధ్యత తప్ప మరేమీ దక్కలేదు''

> **నవల!**
>
> *జార్జెస్ సిమెనన్ ఆయన పేరు. గొప్ప ఫ్రెంచి నవలా రచయిత. 17 కలం పేర్లతో సిమెనన్ 450 పుస్తకాలను వ్రాశాడు! ఆయనొక నవలను 25 గంటల్లో వ్రాశాడు! మన వాళ్ళయితే ఓ పూటలోనే ఓ నవల వ్రాసెయ్యగలమంటారు!*
>
> కొండిమెల

''ములుకులకన్నా వాడిగా నా హృదయాన్ని భేదిస్తున్నావు సీతా! భేదిస్తున్నావు. నువ్వెంత నిరంకుశంగా భేదించినా సీతారాముల అపూర్వ ప్రేమ నిత్యము, సత్యము, నిరంతరము''

''అది నిత్యమైనా, సత్యమైనా, నిరంతరమైనా సీత మూలంగానేగాని విడిచిపెట్టిన రాముని వల్ల కాదుగదా ప్రభూ!?''

''వదిలిపెట్టడం యాదృచ్ఛికం. నీమీద ప్రేమ నిత్యమైంది కాకపోతే నిన్ను వదలటంతోబాటు నేను మనోవాంఛనుకూడా పరిత్యజించగలనా? మరొకరిని వివాహం చేసుకోకుండా ఉండగలనా?''

''అది త్యాగమని నన్ను నమ్మిస్తున్నారా స్వామీ? అది త్యాగం కాదు. మీ పిరికితనం. సడలిన వయసులోనైనా వివాహం చేసుకోగల సాహసం దశరథ మహారాజుకుండవచ్చుగానీ, భార్యమీద నమ్మకముంచలేని దాశరథికి లేదు''

''ఎంతమాటన్నావ్ సీతా! నిన్ను నేను అనుమానించానా?''

''అనుమానం లేకపోతే అగ్ని పరీక్షలెందుకు స్వామీ? అభాండాలు వెయ్యటానికి లంక వద్ద మీ అయోధ్య ప్రజలు లేరు. సీతను శుద్ధి చేసి తీసుకురమ్మని రాజధాని నుండి వర్తమానం అందలేదు. మీ వెంటనున్న సోదరులుగానీ సైనికులుగానీ పరీక్ష అవసరమని భావించలేదు. ఎవరి మీదనో నెపం పెట్టి తమరి ఎదలో మెదిలే అనుమానం తీర్చుకోవటానికి చితి పేర్పించారు. మీరు తప్ప మరో ధ్యాసే ఎరుగని ఇల్లాలిని అవమానించారు''


''రఘువంశ సింహాసనాధీశురాలిని ఏ ఒక్కరూ వేలెత్తి చూపకూడదనే పవిత్రాశయంతో నేను చేసిన ప్రయత్నాన్ని అపార్థం చేసుకున్నావు దేవీ!''

''అయినా ఫలితం దక్కకపోవడం నా దురదృష్టం. ఒక పామరుని వాచాలత్వం అగ్ని భగవానుడిచ్చిన సాక్ష్యాన్ని ఆర్పివేయగలిగింది. దయామయుడని కీర్తింపబడే రాముడిచేత నిందు చూలాలుగా ఉన్న అంతఃపుర కాంత నిర్దాక్షిణ్యంగా గెంటివేయబడింది''

''ఇన్నేళ్ళ మన అన్యోన్యతలో ఇదా నీవు అర్థం చేసుకుంది?''

''మన్నించండి స్వామీ! లంకలో అగ్నిపరీక్షకు ఆజ్ఞాపించినప్పుడు కూడా ఈ ప్రశ్న నేను వెయ్యలేదు. బలవంతుడైన శత్రువు ఆడదాన్ని అపహరించుకుపోతే, ఆ అబలకు ఏ హానీ కలగకుండా కాపాడే బాధ్యత పురుషునిది. ఏడాది కాలం అతీగతీ లేకుండా పరపురుషునివద్ద వదలిపెట్టి ఆమె శీలాన్ని పరీక్షించాలని కోరడం ఏ మగనికైనా న్యాయమంటారా? సంవత్సరం పాటు భార్య చెర విడిపించలేని రఘురాముని అసమర్థత కప్పిపుచ్చటానికి అగ్నిపరీక్ష చేయించారా లేక నా శీలాన్ని శంకించి చేయించారా చెప్పండి. నా మనసు సర్వకాల సర్వావస్థల్లోనూ మీనుండి దూరంకాదని మీకు తెలుసు. అయినా అనుమానించారంటే నా రఘురాముని వైతికస్థాయి ఎంత దిగజారిందా అన్న ఆవేదన నన్ను దహించివేసింది.

''వదలి ఉండలేనంత గాఢంగా అయోనిజ వలచిందిగాబట్టి రాముడు లోకోత్తర సుందరాకారుడై ఉండవచ్చుగానీ రావణుడు అంద విహీనుడుకాదు. ఐశ్వర్యంలో తక్కిన భూమండలమంతా కలిపినా అతనికి సాటిరాదని మీరే చెప్పారు. గుణహీనుడుకాదని నా అనుభవం. గుణహీనుడైతే నిస్సహాయురాలిగా ఇంట చిక్కిన ఆడదాన్ని ఊరుకోడు. అంతటివాణ్ణి నిరాదరించి అహర్నిశలు మీకోసం పరితపించిన నన్ను అగ్నిపరీక్షకు గురి చేయడమంటే అవమానించడం కాదా? ఒకవేళ అన్యదా జరిగినా తనదిగాని తప్పుకు అబలను బాధ్యురాలుగా చేయడం అమానుషం కాదా? ఈ భావనలన్నీ నా మనసు



మ కలిసివేసే సమయంలో నా రామునికన్నా రావణుడే గుణంలో ఉన్నతుడేమోనన్న అనుమానాన్ని నా ఆత్మలోనే అణగదొక్కటానికి ఈ సీత పడే యాతన మీకు కోటి జన్మల రుణం స్వామీ!''

''నన్ను ఎంత దారుణంగా అర్థం చేసుకున్నావ్ సీతా! ధర్మ స్వరూపులైన జనక రాజర్షి ప్రాపకంలో పెరిగి, స్వయంగా వేదవేదాంగాలు అభ్యసించిన నీ నోటినుండి రావలసిన మాటలా ఇవి?

''ఇంత ఉన్నతురాలినైన నన్ను ఒక పామరుని మాటను సాకుగా చూపి పొగొట్టుకోవడం నష్టమని మీ ఆలోచనకు తట్టి ఉంటే ధన్యురాలిని''

''వద్దు సీతా! వద్దు. నీ ఎడబాటుతో క్రుంగిపోయిన నన్ను ఇంకా చిత్రవధ చేయొద్దు. విజ్ఞాన పరిపుష్టమైన సీతను నేను భరించలేను. అనురాగ దేవతైన నా పాత సీతను నాకు ప్రసాదించు. నన్ను కరుణించు''

''ఆ సీత మిగల్లేదు స్వామీ! లజ్జా అవమానాలు ఆ సీతను కొరుక్కుతిన్నాయి. మిగిలిందల్లా బాధ్యతామూర్తిగా మారిన సీత. రఘువంశాంకురాలైన ఈ లవకుశులను మీకు అప్పగించడానికి మాత్రమే మిగిలి ఉంది. మీరు మరొక స్త్రీని పెళ్ళాడరని నాకు తెలుసు. రఘువంశం వారసులు లేకుండా అంతరించడం ఇష్టంలేక వీరిని కన్నాను. వీరు పెరుగుతున్న గర్భాన్ని అనుమానించే మీరు నన్ను వదిలేశారు. రావణుడు చనిపోయిన తరువాత సీత అగ్నిప్రవేశం చేసి తన నైర్మల్యాన్ని నిరూపించుకుంది. కాబట్టి ఈ బిడ్డలు రావణ సంతానం అనటానికి ఆస్కారంలేదు. నా మీద ఇప్పటికైనా నమ్మకముంచి ఈ బిడ్డలను రఘువంశ సంజాతులుగా స్వీకరించండి. ఇదే నా కడసారి వందనం''

సీత ఒక్క ఉదుటున వెనక్కు తిరిగింది ''అమ్మా భూదేవీ! సహనానికి మూల విరాట్టువైన సుహాసినీ! స్త్రీ జీవితంతో విసిగిపోయిన నన్ను క్షమించు. నీ చల్లని ఒడిలో ఒదిగి నన్ను విశ్రాంతి తీసుకోనీ తల్లీ. అమ్మా వసుంధరా! రత్నగర్భా!...''

చేతులు చాచి పరుగు తీసింది.

''సీతా! ఆగు సీతా ఆగు...'' రాముడు వెంటపడ్డాడు. సీత భూగర్భంలోకి ఉరికింది. రాముడు అందుకునేలోపు భూమి మూసుకుపోయింది. స్త్రీ జాతికి ఆభరణంగా ఆత్మాభిమానాన్ని లోకంలో విడిచి సీత సమాధి అయిపోయింది. ●

# ఎవరికి ఎవరు?—9

## 'కోకిల' వీడియో క్యాసెట్ విజేతలు

1. పి. దుర్గాభవాని
కేరాఫ్ జి సుశీలాదేవి
ఇం.నెం.15/194
సత్యనారాయణపురం
గుడివాడ–521301

2. బి.శంకర్
హౌస్ నెం. 17–6–/13
ఉప్పునూతల్ రోడ్
అచ్చంపేట్
మహబూబ్‌నగర్ జిల్లా

3. వి.గోపాలకృష్ణ
తారకరామా కాలనీ
డోర్ నెం.2–92
ఇంద్రపాలెం
కాకినాడ–6

### ఎవరికి ఎవరు—9 జవాబులు

| | |
|---|---|
| జయప్రద | చారుహాసన్ |
| విజయనిర్మల | నరేష్ |
| సుహాసిని | రాజబాబు |
| ఆనందబాబు | కృష్ణ |

## మరో పదిమంది కన్సొలేషన్ బహుమతి పొందిన విజేతలు

1. డి.దివాకర్
114 క్రాస్ స్ట్రీట్
యునైటెడ్ ఇండియా కాలనీ
మద్రాస్–600024

2. ఎస్. కుమారస్వామి
ఇంటి నెం. టి 2–297
తిలక్‌రోడ్
గోదావరిఖని
కరీమ్‌నగర్ జిల్లా–505209

3. డి వెంకటేష్ .
సన్నాఫ్ డి నారాయణ
ఫ్లాట్ నెం.45
ఆదిత్యనగర్
బిహైండ్ బక్‌ఫ్యాక్టరీ
కర్నూల్–518002

4. కె.వినయ్‌బాబు
6–8–110/20
సాగర్‌వీధి
హనుమకొండ–506011

5. అఫ్‌జల్‌అలీ
ఇం. నెం.15.1.26
సీతారామనగర్ కాలనీ
భద్రాచలం–507112
ఖమ్మంజిల్లా

6. పి.చైతన్య
డాటరాఫ్ పి.కృష్ణఫర్
పిసీ ఆపరేటర్
డివిజనల్ పౌరసంబంధాల కార్యాలయం
జమ్మలమడుగు
కడపజిల్లా

7. ధరణి మధుర
వైఫాఫ్ ధరణి నాగభూషణం
టెలిఫోన్ ఆపరేటర్
రామాయంపేట–502101
మెదక్ జిల్లా

8. షేక్ అక్బర్ అలీ
ఇం.నెం. 1–203 ఇ 46
మదీనామసీదు వీధి
మార్కాపురం–523316
ప్రకాశంజిల్లా

9. ఎస్.డి బషీ సుభాని
డాటరాఫ్ ఎస్.డి దస్తగిరి
ఇం.నెం. 9–63–2 ఒయిఎ
హమీద్ స్ట్రీట్.
విజయవాడ– 520001

వీలి వెంకటేష్
బాపూజీకాలనీ
సూళ్ళూరుపేట
నెల్లూరుజిల్లా
524121

## సెట్‌లో అవుట్–15 జవాబు

చిరంజీవి, వెంకటేష్, నాగార్జున, కమల్‌హాసన్, రజనీకాంత్‌లతో త్వరలో చిత్రరంగప్రవేశం చేయబోతున్న తెలుగుహీరో వెంకటేష్.

సెట్‌లో ఔట్–15
విజేత

పి సత్యనారాయణ
యస్.ఐ.జి–60
4–72–2
లాసన్స్ బే కాలనీ
విశాఖపట్నం–530017